ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09.01.2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇద్దరి మధ్య సంభాషణలకు మాత్రమే కాక తరతరాలకు సంస్కృతిని, వారసత్వాన్ని, సంప్రదాయాలను అందించడానికి, పరిరక్షించడానికి భాష దోహద పడుతుందని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు.

2. ఐఈడి ల నిరోధం, అంతర్గత భద్రత ఆర్కిటెక్చర్ ను బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన నేషనల్ ఐఈడి డాటా మేనేజ్మెంట్ సిస్టం ను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వర్చువల్ గా ప్రారంభించారు.

3. రక్షణ ఉత్పత్తిలో రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా అవతరిస్తోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

4. సృజనాత్మక కంటెంట్ ను డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రోత్సహించడం, ప్రదర్శించడానికి ఉద్దేశించిన క్రియేటర్స్ కార్నర్ ను కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆవిష్కరించారు.

## VP- INTERNATIONAL INDIAN LANGUAGES

ఇద్దరి మధ్య సంభాషణకు మాత్రమే కాక తరతరాలకు సంస్కృతిని , వారసత్వాన్ని, భాష సంప్రదాయాలను అందించడానికి , కాపాడటానికి దోహద పడుతుందని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన మూడవ అంతర్జాతీయ భారతీయ భాషల సదస్సులో పాల్గొని మాట్లాడారు. సమాజ అనుభవాలను భాష ముందుకు తీసుకువెళుతుందని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో అస్సామీ భాషకు ప్రాచీన భాష హోదా లభించిందని తెలిపారు. ఆయుర్వేదానికి మలయాళీ భాష ఎంతో సేవలు అందించిందని ప్రశంసించారు. శాసననాలను మొదట రాళ్లపైన తాటి ఆకుల పైన నిక్షిప్తం చేసే వారిని ఇప్పుడు డిజిటల్ స్క్రీన్స్ పైన లిఖిస్తున్నారని , మానవ అభివృద్ధికి భాషలు కీలక పాత్రను పోషించాయని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు.

**NSD**

## REV. SHAH NIDMS

ఐఈడి ల నిరోధం, అంతర్గత భద్రత ఆర్కిటెక్చర్ను బలోపేతం చేయడం కొరకు ఏర్పాటు చేసిన నేషనల్ ఐ ఈ డి డాటా మేనేజ్మెంట్ సిస్టం N I D M S ను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ. .. కొత్త సిస్టం ఏర్పాటు చేయడం కంటే కూడా ఏజెన్సీలు పరస్పరము , సమన్వయంతో పని చేయడమే మంచిది అని అన్నారు. సరైన సమాచారాన్ని సరైన సమయంలో సరైన స్థలంలో అందించడానికి. NIDMS సేవలందిస్తుందని చెప్పారు. దీనిని నేషనల్ సెక్యూరిటీ గార్డ్ NSG అభివృద్ధి చేసిందని వెల్లడించారు. ఇంప్రూవ్డ్ ఎక్స్ ప్లూజివ్ డివైసెస్ కు సంబంధించి సమాచార సేకరణ, విశ్లేషణ , చేరవేతను క్రమబద్ధంగా నిర్వహించడానికి. ఈ జాతీయ స్థాయి డిజిటల్ ప్లాట్ఫామ్ NIDMS ఉపయోగపడుతుందని అమిత్ షా చెప్పారు . ఆన్లైన్లో లభించిన డాటాను దేశ వ్యాప్తంగా ఉన్న ఏ టి ఎస్ యూనిట్లు, పోలీసులు, సిపిఎఫ్ లు వినియోగించుకోవడానికి NIDMS దోహదపడుతుందని మంత్రి చెప్పారు. ఈ ప్లాట్ ఫామ్ ని రెండు వైపులా వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడైనా ఐఈడీల తో

పేలుళ్లు జరిగినప్పుడు లేదా ఉగ్రవాద కార్యకలాపాలపై దర్యాప్తు జరుగుతున్న సందర్భంలో విశ్లేషణ జరపడానికి ఇది సురక్షితమైన వ్యవస్థగా పనిచేస్తుందని తెలిపారు.
ఉగ్రవాద కార్యకలాపాల నుంచి దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి NIDMS ఏర్పాటు ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని హోం శాఖ మంత్రి తెలిపారు.

**NSD**

## MEA - PRAVASI BHARATIYA DIWAS

ఈరోజు ప్రవాస భారతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 9వ తేదీన మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారతకు తిరిగి వచ్చిన సందర్భాన్ని పురష్కరించుకుని ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటారు. ప్రవాస భారతీయులు దేశ సంప్రదాయాలను, ఆలోచనలను విలువలను , సంస్కృతిని ఖండంతరాల్లోకి తీసుకువెళుతున్నారని. భారతదేశం ప్రపంచంతో అనుసంధానించడానికి వీరు వంతెనగా నిలిచారని విదేశాంగ శాఖ తెలిపింది . దేశ సంస్కృతికి ప్రవాస భారతీయులు ప్రచారకర్తలుగా పేర్కొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోది చేసిన వాఖ్యలను మంత్రిత్వ శాఖ ఈ సంధర్భంగా ప్రస్తావించింది.

**NSD**

## SOMNATH SWABHIMAN PARV

సోమనాథ దేవాలయంలో జరుగుతున్న నాలుగు రోజుల సొమనాథ స్వాభిమాన పర్వంతో ఆధ్యాత్మిక కలను సంతరింప చేసుకుంది. రేపు జరిగే ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారు. సోమనాథ దేవాలయంలో జరుగుతున్న నాలుగు రోజుల సొమనాథ స్వాభిమాన పర్వంతో ఆధ్యాత్మిక కలను సంతరింపచేసుకుంది. రేపు జరిగే ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారు. ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మికత భావం జాతీయ గుర్తింపుతో అలరారుతోంది. ఈ సందర్భంగా. వీధులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న భక్తులలకు ఆహ్వానం పలుకుతూ. కూడళ్ల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

అలాగే వేదమంత్రాలు , శివస్మరణ , భజన గీతాలను ఏర్పాటు చేశారు. 72 గంటల అఖండ ఓంకార జపం తో పట్టనమంత శివమయంగా మారిపోయింది . ఈ ఉత్సవం గత చరిత్ర వైభవానికి ప్రస్తుత ఆధ్యాత్మికత ఒక అనుసంధానంగా నిలిచింది.

**NSD**

**CHHATTISGARH-MAOISTS SURRENDERED**

ఛత్తీస్‌గఢ్ లోని, దంతేవాడ జిల్లాలో 63 మంది మావోయిస్టులు ఈరోజు పోలీసుల ముందు లొంగిపోయారు. వీరిలో 36 మందిపై ఒక కోటి 19 లక్షల 50 వేల రూపాయల నగదు బహుమతి ఉంది. దంతేవాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ రాయ్ ఎదుట వీరు లొంగిపోయారు. అనంతరం ఎస్పీ మీడియాతో మాట్లాడి పతూ... లొంగిపోయిన వారిలో 18 మంది మహిళా మావోయస్టులు ఉన్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు దర్భా డివిజన్, దక్షిణ బస్తర్ , పశ్చిమ బస్తర్ , మాడ్ ప్రాంతం అలాగే పొరుగున ఉన్న ఒడిశా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో క్రియాశీలకంగా పని చేసినట్లు చెప్పారు. ఈ మావోయిస్టులు పోలీసులతో ఎదురుకాల్పులు , ఐఈడీ పేలుళ్లు , అగ్నిప్రమాదాలు, హత్యలు, కాల్పుల ఘటనల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం కింద లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు యాభై వేల రూపాయల ప్రోత్సాహక మొత్తాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.

NSD

**RAJNATH EV PLANT DAY**

రక్షణ ఉత్పత్తిలో రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా అవతరిస్తోందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఈరోజు చెప్పారు. ఉత్తరప్రదేశ్ , లక్నో లో ని సరోజినీ నగర్ ప్రాంతంలో అశోక్ లైలాండ్ ఎలక్ట్రిక్ వెహికల్ ఫ్యాక్టరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... వ్యాపారులు , పెట్టుబడిదారుల విశ్వాసం చూర గొనడానికి నిబంధనల సరళీకరణతో పాటు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుందని మంత్రి చెప్పారు.

మొదట్లో రక్షణ ఉత్పత్తి సంవత్సరానికి 46 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉండగా , అది ఇప్పుడు 15 లక్షల కోట్ల రూపాయలకు చేరిందని తెలిపారు. అలాగే రక్షణ రంగ ఎగుమతులు కూడా అనేక రెట్లు పెరి గాయని తెలిపారు. రక్షణ ఎగుమతులు గతంలో 1,000 కోట్ల రూపాయలు ఉండగా అది ఇప్పుడు 25 వేల కోట్లకు చేరుకుందని. 2029-30 నాటికి 50 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని రక్షణ మంత్రి అంచనా వేశారు.

బైట్ ... **RAJNATH**

లక్నోలో బ్రహ్మోస్ తయారీ సంస్థ ఏర్పాటు తర్వాత భారీ పరిశ్రమల రంగంలో ప్రారంభమైన పరిశ్రమగా ఇది నిలిచింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి , హెచ్డి కుమారస్వామి, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.

**NSD**

**EVE. VAISHNAW- CREATOR'S CORNER**

సృజనాత్మక కం టెంట్ ను డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రోత్సహించడం , ప్రదర్శించడానికి ఉద్దేశించిన క్రియేటర్స్ కార్నర్ ను ఈరోజు న్యూఢిల్లీలో సమాచార , ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఆ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైష్ణవ్ మాట్లాడుతూ... క్రియేటర్స్ ఎకనామిక్ కొరకు కోటి మంది యువతను అనుసంధానించడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఇందుకుగాను ప్రసార మంత్రిత్వ శాఖ ఈ ఏడాది సమూల మార్పులను తీసుకురానిందని , ఇందులో కొత్త ఆపరేటింగ్ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ చర్య ద్వారా సమాచార , ప్రసార మంత్రిత్వ శాఖ ప్రసా రభారతి సంబంధిత సంస్థలు , పరిశ్రమలు , భాగస్వాములు , కొత్తతరం ఆవిష్కర్తలు , సాంకేతికత లపై దృష్టి సారిస్తుందని మంత్రి వివరించారు.

NSD

**REV. IMD WEATHER**

ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఈ ఉదయం తేలికపాటి వర్షం కురిసింది. రేపటి వరకు బీహార్‌లో దట్టమైన పొగమంచు అలుముకుంటుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే రేపటి వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ లలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జమ్మూ కాశ్మీర్ , లడఖ్, గిల్గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, చండీగఢ్, పశ్చిమ రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, తూర్పు ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్, బీహార్, సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్ , సిక్కిం, ఈశాన్య ప్రాంతాలలో వచ్చే మూడు రోజుల పాటు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉంది. రేపటి వరకు నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న తూర్పు భూమధ్య రేఖ, హిందూ మహాసముద్ర ప్రాంతాలలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని ఐఎండి అంచనా వేసింది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు.

**NSD**

**BS DP-I 09.01.2026**

**VP- INTERNATIONAL INDIAN LANGUAGES- (EARLY)**

Vice President CP Radhakrishnan has said that the importance of language lies not only in communication between two individuals, but also in preserving and passing on culture, heritage, and traditions across generations. Mr. Radhakrishnan said this while gracing the 3rd International Indian Languages Conference in New Delhi today. The Vice President emphasised that languages carry the collective memory of society as a whole. He said that, under the leadership of Prime Minister Narendra Modi, Assamese language has been given the classical language status. The Vice President also credited Malayalam language for its contribution to Ayurveda. He noted that from the earliest inscriptions on stone and palm leaves to today's digital screens, language has played a vital role in human progress.

**(S/B - VP RADHAKRISHNAN IN GNR MAIL)**

**<><> VISHNU/1350 HRS**

**GAURAV EP-I 09.01.2026**

**EVE. VAISHNAW- CREATOR'S CORNER**